న్యూ జోష్..!

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

2024 నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి యువతి, యువకులు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ గ్రామాల్లోని పురవీధుల్లో సందడి చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగవల్లికలను పలు రకాల రంగులతో అలంకరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే సోమవారం ఉదయం పలు గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్త సంవత్సరంలో చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని, సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


సతుపల్లిటౌన్: కేక్‌కట్ చేస్తున్న సీఐ మోహన్‌బాబు


ఎర్రుపాలెం: చర్చిలో విందు చేస్తున్న క్రైస్తవ భక్తులు


వైరా: 20 వార్డులో..


వైరారూరల్: తాటిపూడిలో కేక్ కట్ చేస్తున్న తల్లి, కుమారుడు


కల్లూరు: ముగ్గు వేస్తున్న మహిళ



వైరా: ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్) దివ్యబలి పూజ సమర్పిస్తున్న ఫాదర్


కల్లూరు: ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి


వైరా: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్


సత్తుపల్లి: మాజీ ఎమ్మెల్యే సండ్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, నాయకులు


కొణిజర్లలో..


సత్తుపల్లిరూరల్: జేవీఆర్ ఓసీలో కేక్‌కట్ చేస్తున్న కార్మికులు


కొణిజర్ల: బీసీ కాలనీ చర్చిలో..


తల్లాడ: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


తల్లాడ: చర్చిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న పోలేపల్లి నాగేశ్వరరావు


మధిర: శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి


సత్తుపల్లి కోర్టులో కేక్ కట్ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి


ఏన్కూరు: గార్లఒడ్డు దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


చింతకాని: లచ్చగూడెం గ్రామంలో..


మధిర: సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



సత్తుపల్లిలో ముగ్గు వేస్తున్న మహిళలు

క్లుప్తంగా

మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు


మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొణిజర్ల సర్పంచ్ రామారావు

కొణిజర్ల: రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు, సమత సూపర్ జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ కొణతం ఉమాశంకర్, రాయల పుల్లయ్య, ధర్మసోత్ కోటేష్, ఓర్సు సురేందర్, వీరన్న, మాధవరావు, రాము, మురళి, శ్రీను, సీతారాములు తదితరులు ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ


దుస్తులు అందజేస్తున్న శీలం వెంకటరెడ్డి, విద్యాలత దంపతులు

మధిరరూరల్: మండలంలోని కష్టాపురం చర్చిలో పాస్టర్ శ్యామ్ ఆధ్వర్యంలో భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత దంపతుల ఆర్థిక సాయంతో నిరుపేదలకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా శీలం వెంకటరెడ్డి దంపతులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దాతలకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపూజీ, చర్చి నిర్వాహకులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ వితరణ


దివ్యాంగుడికి వీల్‌చైర్ అందిస్తున్న లయన్స్ సభ్యులు

వైరారూరల్: లయన్స్‌క్లబ్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలను పురస్కరించుకోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన ఆవాల రామారావు అను దివ్యాంగుడికి వీల్ చైర్‌ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, ఎంపీటీసీ అల్లిక కాటంరాజు, తాతా నిర్మల, కట్ల సురేష్, ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, సతీష్, శ్రీరామ్, కవిత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నూతన సంవత్సరాల వేడుకలను పురస్కరించుకోని సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అన్వర్, షేక్.అంజద్ షాషా, షేక్.హైమద్, బుడిగి రాము, బుడిగి నవీన్, షేక్.నబీ, జూపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుబ్బల మంగమ్మకు మొక్కుల చెల్లింపు


మొక్కు చెల్లించుకుంటున్న యువకులు

తల్లాడ: మండలంలోని నారాయణపురానికి చెందిన పాట్టేటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో యువకులు సోమవారం పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం కోర్సుగూడెం గ్రామంలో గుబ్బల మంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యేగా మట్టా రాగమయి గెలుపొందాలని కోరుకున్న మొక్కును తీర్చుకున్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు


బోనకల్: రథానికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు ఆలయ అర్చకులు సోమవారం పూజలు నిర్వహించారు. అక్షింతలు తీసుకొచ్చిన రథానికి భక్తులు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వీటిని మండలంలోని మండలంలోని 22 గ్రామాలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేసే భాగ్యం నాకు కలగడం పూర్వ జన్మ సుకృతంగా బావిస్తున్నానన్నారు. ట్రస్ట్ సభ్యులు కొమ్మినేని ఉపేందర్, బోయినపల్లి గోపాల్, వీరపనేని అప్పారావు, కటకం శ్రీనివాసరావు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

ముదిగొండ: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రామభక్తులు సోమవారం అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలకు దేవాలయ అర్చకులు రొంపిచర్ల కిషోర్ ఆచార్యులు, యజ్ఞేష్ ఆచార్యులు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఊరేగింపు చేశారు. అక్షింతలను తలపై మేసి భక్తులకు చూపించారు. ఆలయన కమిటీ నిర్వాహకులు గొట్టిముక్కల ఉపేందర్, వెంకటేశ్వర్లు, గోవిందరావు, సాయిరాం, సైదారావు తదితరులు పాల్గొన్నారు.


ముదిగొండ: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

రుణమాఫీ కోసం ఎదురుచూపు


కల్లూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ


రుణామాఫీ అయినట్లు బ్యాంక్ ఎదుట పెట్టిన జాబితా

కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్న రుణమాఫీ ప్రక్రియ నేటికీ పూర్తి కాలేదు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పుడు నిలిచిపోయిన రుణమాఫీ ఎప్పుడు ప్రారంభమౌతుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ రుణాల మాఫీ మూడునెలల పాటు రైతుల ఖాతాలో జమ అయినప్పటికీ.. ఇంకా 40 శాతం మందికి రుణాలు అందించాలి. 2018లో తీసుకున్న రుణాలు ఎస్‌బీహెచ్, ఆంధ్రా బ్యాంక్, ఏపీజీవీబీ తదితర బ్యాంకుల్లో మాఫీ కాకుండా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు గ్రామాల్లో ఏఈఓల ద్వారా పరిశీలన జరిపారు. మిగిలిన రుణాల ప్రక్రియను సత్వరమే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

డబ్బులు అకౌంట్‌లో వేయండి..


రుణమాఫీకి సంబంధించిన డబ్బులు అకౌంట్‌లో వేయండి. తీసుకున్న రుణం మాఫీ అయినట్లు, బ్యాంకులో డబ్బులు జమ అయినట్లు మెసేజ్ వచ్చింది. కాని అకౌంట్‌లో డబ్బులు పడలేదు. బ్యాంకు మేనేజర్‌ను అడిగితే మాకు సంబంధంలేదని అంటున్నారు.

- దామాల సురేష్, రైతు, కల్లూరు

రుణాలు మాఫీ చేసి ఆదుకోండి..


అక్టోబర్ నెలలో రుణాలు మాఫీ అయినట్లు బ్యాంక్ ఎదుట లిస్ట్ పెట్టారు. కాని అకౌంట్‌లో డబ్బులు పడలేదు. ఇప్పటికైనా కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి. రుణమాఫీ కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నాం.

- సాయిని నారాయణరావు, రైతు, పుల్లయ్య బంజరు

నేటి ప్రజాపాలన గ్రామ సభలు

కొణిజర్ల: మండలంలో నేడు నాలుగు పంచాయతీలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి తీగలబంజర, చిన్నగోపతి, మధ్యాహ్నం 1 గంటల నుంచి సాలెబంజర, పెద్దగోపతి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు గాను ఐదింటికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, తహసీల్దార్ ఎండీ తఫజల్ హుస్సేన్ ల నేతృత్వంలో రెండు బృందాల మండల స్థాయి అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి, గొల్లెనపాడు, విప్పలమడక, లింగన్నపాలెం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నేడు నిర్వహిస్తారు. ఈ సభలు తహసీల్దార్ కేవీకే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అష్టగుర్తి, గొల్లెనపాడులో జరుగగా.. ఎంపీఓ జ్యోస్నదేవి ఆధ్వర్యంలో లింగన్నపాలెం, విప్పలమడక గ్రామాల్లో నిర్వహిస్తారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సత్తుపల్లి: శరత్‌కంటి ఆస్పత్రి ఆధ్వర్యాన మంగళవారం స్థానిక జవహర్‌నగర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం నాయకులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పొంగులేటిని కలిసిన బాల్య మిత్రులు


మంత్రి పొంగులేటితో మిత్రులు

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి చదివిన బాల్య మిత్రులు సోమవారం నారాయణపురంలో పొంగులేటిని కలుసుకున్నారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అందరకీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొంగులేటి మిత్రులు మాట్లాడుతూ.. మాతో కలిసి చదువుకున్న మా మిత్రుడు తెలంగాణ రాష్ట్ర మంత్రి కావడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటితో మంచి జరుగుతుందన్నారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో మిత్రులు హౌసింగ్ ఏఈ బొగ్గుల వెంకట్రామిరెడ్డి, సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, పెద్దబోయిన శ్రీను, ఎస్‌కే అమీరుద్దీన్, శ్రీనివాసాచార్యులు, దోసపాటి శ్రీను, పాపయ్య, మోహన్‌బాబు, ఉస్మాన్, నాగేంద్రబాబు, సత్యం, రెడ్డి తదితరులు ఉన్నారు.

తల్లాడ కాంగ్రెస్ నాయకులు..

తల్లాడ: తల్లాడలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పొంగులేటి నారాయణపురం వెళ్తుండగా.. నాయకులు, కార్యకర్తలు ఆపి నూతన సంవత్సర కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. తిరుగు ప్రయాణంలో మంత్రి శ్రీనివాసరెడ్డిని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుదాకర్ ఆధ్వర్యంలో మంత్రికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొందరు నాయకులు, కార్యకర్తలు నారాయణపురం వెళ్లి మంత్రిని కలిశారు. మంత్రికి మెమెంటో అందజేశారు.

నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ

విశ్వబ్రాహ్మణ సంఘం..


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు

చింతకాని: చింతకానిలో విశ్వబ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం మండల నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గంటల వెంకటాచారి, ఉపాధ్యక్షుడు తోగటి కోటాచారి, ప్రధాన కార్యదర్శి గంటల అంజయ్య చారి, సంయుక్త కార్యదర్శి అనుగోజు వెంకటాచారి, సభ్యులు గంటల సీతారామచారి, కత్రోజు శ్రీనివాసాచారి, వజ్రాల వెంకటేశ్వరచారి, ముత్యాల కృష్ణాచారి, మామిళ్లపల్లి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కిలారు మనోహర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

టీపీజేఎల్‌ఏ క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి..

సత్తుపల్లిరూరల్: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆవిష్కరించారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు లక్కినేని ప్రసాద్, మట్టా అజయ్‌కుమార్, పర్సా రమేష్, సీహెచ్ ప్రభాకర్ రావు, ప్రభుకుమార్, పి.రాఘవరావు పాల్గొన్నారు. అదే విధంగా సత్తుపల్లి డివిజన్ సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి వెంకటేశ్వరరావు, బాబురావు, సత్యనారాయణ, మోహన్‌రావు, ప్రసాద్, ఓంకార్ పాల్గొన్నారు.

ఆర్‌సీఎం చర్చిలో..

కల్లూరురూరల్: క్రైస్తవుల కాలమానిని సోమవారం మండలంలోని చెన్నూరులోని ఆర్‌సీఎం చర్చిలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు జోజిబాబు, కన్యస్త్రీలు క్లారా శాంతి, జనీత ఉపదేశకులు రాంబాబు, ఇశ్రాయేలు, సర్వేశ్వరావు పాల్గొన్నారు.


కల్లూరురూరల్: చెన్నూరులోని ఆర్‌సీఎం చర్చిలో..